ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 14.08.2024 సమయం: 20.00 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశం వైవిధ్యం, బహుళ సంస్కృతులలో కూడా మనం ఒక సమైక్యమైన దేశంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
2. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, సమాజంలో అణచివేతను ఎదుర్కొంటున్న ఇతర అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం మునుపెన్నడూ లేనన్ని కార్యక్రమాలు చేపట్టిందని రాష్ట్రపతి తెలిపారు.
3. రేపు న్యూఢిల్లీలోని ఎర్రకోట బురుజుల నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోదీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రారంభించి, దేశప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు
4. దేశ రక్షణ రంగాన్ని స్వావలంబన చేసేందుకు తమ ప్రభుత్వం గత పదేళ్లలో అనేక సంస్కరణలు చేపట్టిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.
5. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అగ్నిమాపక, హోంగార్డులు, పౌరరక్షణ, నేర సంస్కరణల సేవలకు చెందిన ఒక వెయ్యి 37 మందికి ధైర్యసాహసాలు కనబరిచినందుకు ఇచ్చే పతకాలను, సర్వీస్ పతకాలను ప్రకటించారు.

--------

**PREZ SPEECH (EMBARGOED TILL PREZ ADDRESS IS OVER)**

భారతదేశం వైవిధ్యం, బహుళ సంస్కృతులలో కూడా మనం ఒక సమైక్యమైన దేశంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో ముర్ము - నిర్ణయాత్మకమైన, ఖచ్చితమైన చర్యలను ఒక ఉపకరణంగా మార్చుకోవాలని, మన దేశం వంటి సువిశాల దేశంలో సామాజిక

అసమానతల పేరిట అసమ్మతిని, అశాంతిని ప్రేరేపించే శక్తులను తిరస్కరించాలని అన్నారు.
సామాజిక ప్రజాస్వామ్యం పునాదిగా ఉంటే తప్ప రాజకీయ ప్రజాస్వామ్యం నిలవదని భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను ఉటంకిస్తూ రాష్ట్రపతి అన్నారు. సామాజిక న్యాయం అనేది ప్రభుత్వానికి అతి పెద్ద ప్రాధాన్యత అన్నారు.

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, సమాజంలో అణచివేతను ఎదుర్కొంటున్న ఇతర అట్టడుగు వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం మునుపెన్నడూ లేనన్ని కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఉదాహరణకు ప్రధానమంత్రి సామాజిక్ ఉత్థాన్ ఏవం రోజ్‌గార్ అధారిత్ జన్‌కల్యాణ్, PM సూరజ్ , ప్రధానమంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ వంటి పథకాలు అణగారిన ప్రజలకు నేరుగా ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాయన్నారు.

భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉందని, వార్షిక సగటు వృద్ధి రేటు 8 శాతంగా ఉందన్నారు. దీని వల్ల ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి, దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారి సంఖ్య కూడా బాగా తగ్గిందన్నారు.

భారత్ - ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, త్వరలోనే మొదటి మూడు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా అవతరించబోతోందని ముర్ము గర్వంగా చెప్పారు.

ఈ వేగవంతమైన పురోగతివల్ల - ప్రపంచ దేశాలలో భారతదేశానికి ఉన్నత స్థానం లభించిందని పేర్కొన్నారు. G-20 అధ్యక్ష బాధ్యతను విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత, భారత్ అభివృద్ధి చెందుతున్న దేశంగా తన పాత్రను మరింత పటిష్టం చేసుకుందన్నారు.

ప్రపంచ శాంతి, సౌభాగ్యం పరిధిని మరింత విస్తృతం చేసేందుకు తన తన ప్రభావవంతమైన ఈ స్థానాన్ని ఉపయోగించుకోవాలని భావిస్తున్నట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు.

ఈ సంవత్సరం జూలైలో భారతీయ న్యాయ సంహిత అమల్లోకి తేవడం వల్ల వలస పాలన నాటి మరొక అవశేషాన్ని తొలగించగలిగామని ముర్ము పేర్కొన్నారు. కొత్త నియమావళి కేవలం శిక్షలు విధించడంపైనే కాకుండా నేర బాధితులకు న్యాయం చేకూర్చడంపై దృష్టి సారించిందన్నారు.

ఈరోజు - విభజన భయాందోళనలను గుర్తు చేస్తోందని, అసమానమైన ఈ మానవ విషాదాన్ని

తలుచుకుని అప్పటి విభజన వల్ల విచ్ఛిన్నమైన కుటుంబాలకు సంఘీభావం ప్రకటించాలని అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన 75వ సంవత్సరాన్ని కూడా మనం జరుపుకుంటున్నామని అన్నారు.

రాజ్యాంగంలో పొందుపర్చిన న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే రాజ్యాంగ ఆదర్శాలపై దృఢంగా ఉంటూ, ప్రపంచ వేదికపై భారతదేశం తన సరైన స్థానాన్ని తిరిగి పొందేలా చేయడమే ప్రభుత్వం లక్ష్యం అని రాష్ట్రపతి అన్నారు.

మన దేశం - భగవాన్ బిర్సా ముండా జన్మదినాన్ని జనజాతీయ గౌరవ్ దివస్‌గా జరుపుకోవడం ప్రారంభించిందని అంటూ, వచ్చే ఏడాది ఆయన 150వ జయంతిని జాతీ జాగృతానికి ఆయన చేసిన కృషిని తలుచుకునేందుకు, మరింత గౌరవించుకునేందుకు మరొక అవకాశంగా అందిపుచ్చుకోవాలన్నారు.

లింగ న్యాయం, వాతావరణంలో మార్పుల గురించి ప్రస్తావిస్తూ రాష్ట్రపతి – భారత ప్రభుత్వం మహిళా సంక్షేమానికి, మహిళా సాధికారతకు ఇస్తున్న సమాన ప్రాముఖ్యత గురించి సంతోషిస్తున్నామని, ఇందుకు కేటాయించిన బడ్జెట్ గత దశాబ్ద కాలంలో మూడు రెట్లు పెరిగాయని అన్నారు. వాతావరణం గురించి మాట్లాడుతూ భూగోళం వేడెక్కడం వల్ల వచ్చే అత్యంత తీవ్రమైన పరిణామాల నుంచి ధరిత్రిని కాపాడేందుకు మానవాళి చేస్తున్న పోరాటాలలో భారత్ అగ్రగామిగా నిలుస్తోందన్నారు.

- ఎన్ ఎస్ డి

## PM I DAY

రేపు న్యూఢిల్లీలోని ఎర్రకోట బురుజుల నుంచి ప్రధానమంత్రి నరేంద్రమోదీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రారంభిస్తారు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. వికసిత భారత్ - 2047 అనే ఇతివృత్తంతో ఈ సంవత్సరం స్వాతంత్ర్య వేడుకలు జరుగుతాయి. 2047 కల్లా దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా రూపుదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం చేసే కృషికి - ఈ వేడుకలు ఒక వేదికగా ఉంటాయని - రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. స్వాతంత్ర్య వేడుకల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే లక్ష్యంతో ఎర్రకోట వద్ద జరిగే

వేడుకలకు దాదాపు 6 వేల మంది ప్రత్యేక అతిధులను ఆహ్వానించారు. వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో విశిష్ట సేవలందించినవారు, ప్యారిస్ ఒలింపిక్స్ లో పాల్గొన్న భారత క్రీడా బృందం కూడా ఈ వేడుకల్లో పాల్గొంటుంది.

- **NSD**

**REV: MESSAGE - PM-ID**

ఎర్రకోట బురుజుల నుండి ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే జెండా ఆవిష్కరణ కార్యక్రమం, జాతిని ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసే ప్రసంగాన్ని ఆకాశవాణి - ఏకకాలంలో హిందీ, ఇంగ్లీషు భాషల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. వివిధ భారతి నేషనల్ సర్వీస్, వివిధ్ భారతి స్టేషన్లు, స్థానిక రేడియో స్టేషన్లు, కమ్యూనిటీ రేడియో స్టేషన్లు, FM రెయిన్బో, FM గోల్డ్, ఇతర FM ఛానెల్‌లతో సహ్ అన్ని ఆకాశవాణి స్టేషన్‌లు ఈ ప్రసారాన్ని వారి భాషా ప్రాధాన్యత ప్రకారం ప్రసారం చేస్తాయి.

**NSD**

**RAJNATH- ARMED FORCES**

దేశ రక్షణ రంగాన్ని స్వావలంబన చేసేందుకు తమ ప్రభుత్వం గత పదేళ్లలో అనేక సంస్కరణలు చేపట్టిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ సాయంత్రం ఆకాశవాణిలో- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సాయుధ బలగాలను ఉద్దేశించి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ - గత పదేళ్లలో స్వదేశీ కంపెనీల నుంచి ఆరు లక్షల కోట్ల రూపాయల విలువైన రక్షణ పరికరాలను కొనుగోలు చేశామన్నారు. దీంతో దేశ రక్షణ ఉత్పత్తి రెండింతలు పెరిగిందని చెప్పారు. ఒకప్పుడు ఆయుధాల దిగుమతి దేశంగా భారత్ కు పేరుండేదని, ఇప్పుడు ఎగుమతిదారుగా తనదైన ముద్ర వేస్తోందని రక్షణ మంత్రి చెప్పారు.

**ఎస్ ఎస్ డి**

## GALLANTRY

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అగ్నిమాపక, హోంగార్డులు, పౌరరక్షణ, నేర సంస్కరణల సేవలకు చెందిన ఒక వెయ్యి 37 మందికి ధైర్యసాహసాలు కనబరిచినందుకు ఇచ్చే పతకాలను, సర్వీస్ పతకాలను ప్రకటించారు. తెలంగాణకు చెందిన హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్య తాను చూపించిన ధైర్యసాహాసాలకు గానూ రాష్ట్రపతి పతకానికి ఎంపికయ్యారు. విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించినవారికి రాష్ట్రపతి అవార్డ్ లభిస్తుంది. ఇద్దరు పేరు మోసిన దొంగలను పట్టుకునే సమయంలో దొంగలు తన ఛాతీపై అనేకసార్లు పొడిచినప్పటికీ లెక్క చేయకుండా యాదయ్య వారిని పోలీసులకు అప్పగించారు. అనంతరం పదిహేడు రోజులు ఆస్పత్రిలో ఉన్నారు. తెలంగాణ ప్రత్యేక పోలీసు బెటాలియన్ ఏడీజీ సంజయ్ కుమార్ జైన్, డీసీపీ కటకం మురళీధర్ కూడా రాష్ట్రపతి పతకానికి ఎంపికయ్యారు. ఈ పతకాలకు ఎంపికైన ఏడుగురు అధికారుల్లో ఖమ్మం పోలీసు కమీషనర్ సునీల్ దత్ కు గ్యాలంటరీ మెడల్ లభించగా, సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతితో పాటు ఆరుగురికి సేవా పతకాలు లభించాయి.

**NSD**

## HAR GHAR TIRANGA

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. దేశ సమైక్యతా, సమగ్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. హైదరాబాద్ లో ఈరోజు సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద జాతీయ గీతాలాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దేశభక్తి స్ఫూర్తిని కొనసాగించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కిషన్ రెడ్డి అన్నారు.

**PN**

**PREZ SPEECH (EMBARGOED TILL PREZ ADDRESS IS OVER)**

President Droupadi Murmu today said India is moving together as a cohesive nation with diversity and plurality and tendencies that stoke discord based upon perceived

social hierarchies have to be rejected. In her address to the nation on the eve of Independence Day, the President said the spirit of inclusion pervades every aspect of the country's social life. She stressed that affirmative action must be strengthened as a instrument of inclusion. The President quoted architect of the Indian Constitution Dr BR Ambedkar saying political democracy cannot last unless social democracy lies at its base.

President Murmu highlighted that social justice is a top priority of the Government, and it has taken a number of initiatives for the welfare of the Scheduled Castes, Scheduled Tribes and other marginalised sections of society. The President cited Pradhan Mantri Samajik Utthan evam Rozgar Adharit Jankalyan- PM- SURAJ and Pradhan Mantri Janjati Adivasi Nyaya Maha Abhiyan- PM- JANMAN as some of the initiatives by the government in this regard. President Murmu stated that India has been among the fastest growing major economies, with an average growth rate of 8 percent annually. She said this has not only put more money in the hands of people, it has also drastically reduced the number of people living below the poverty line. She exuded pride that India has become the fifth largest economy in the world, and is also poised to become one of the top three economies soon. President Murmu attributed this to the hard work of farmers and workers, and the farsightedness of planners and wealth-creators.

President Murmu noted that this rapid but equitable progress has given India a higher stature in global affairs. She emphasised that after the successful completion of its G-20 Presidency, India has consolidated its role as the voice of the Global South. She further stated that India intends to use its influential position to expand the scope of world peace and prosperity. President Murmu noted that government has reduced one more relic of the colonial era by adopting the Bharatiya Nyaya Sanhita from July this year. She added that the new code is oriented towards ensuring justice for the victims of crime instead of focusing on punishment alone.

Noting that Vibhajan Vibhishika Smriti Diwas is being observed today, President Murmu said this Day recalls the horrors of Partition. She said the nation recalls the unparalleled human tragedy and stands with the families that were torn apart. President Murmu

noted that the nation is celebrating the 75th year of the Constitution. She said that remaining firm on the Constitutional ideals of justice, equality, liberty and fraternity, government is on the mission to enable India to reclaim its rightful position on the global stage. President Murmu highlighted that India has started celebrating the birth anniversary of Bhagwan Birsa Munda as Janjatiya Gaurav Divas. She said celebrations of his 150th birth anniversary next year will be an opportunity to further honour his contribution to the national reawakening. President Murmu also stressed on gender justice and climate justice. She expressed happiness that the Government has given equal importance to women's welfare and women's empowerment. She noted that the budget allocation for this purpose has more than tripled in the last decade. She said a variety of special government schemes have also been designed keeping the women at the centre. She highlighted that Nari Shakti Vandan Adhiniyam is aimed at ensuring real empowerment of women.

**( Byte- President)**

On climate change, the President observed that climate change has become a reality. She expressed pride that India is at the forefront of humankind's battle to save the planet from the effects of global warming. She urged everyone to make small but effective changes in their lifestyle and contribute to the cause of dealing with the challenge of climate change. President Murmu opined that the Amrit Kaal, the ongoing period of a quarter century leading to the centenary of country's Independence, is going to be shaped by the youth of today. She added that their energy and enthusiasm will help the nation scale new heights. She said the priority is to cultivate the young minds and the National Education Policy has already started showing results. The President appreciated the dedication and hard work of Indian contingent at the recently concluded Paris Olympic Games. She emphasised that the Government has rightly prioritised the development of sports infrastructure,and it is showing results. She said that Indian youngsters are making a mark on the world stage in every sphere of sports. The President added that their achievements have inspired the next generation as well.

**RAJNATH- ARMED FORCES**

Defence Minister Rajnath Singh said that the government has taken several reforms to make the country's defence sector self-reliant. Addressing the armed forces on the eve of Independence Day on Akashwani this evening, Mr Singh said, defense equipment worth six lakh crore rupees was procured from indigenous companies in the last ten years. He said, country's defense production doubled in the same period. He said, domestic defense production has crossed one lakh 25 thousand crore rupees mark.

The Minister pointed out that there was a time when India was known as an arms importing country, but now it is moving beyond this and making its mark as an exporter. He said the country's defense exports reached a record level of 21 thousand crore rupees in 2023-24. The Defence Minister said, six lakh 22 thousand crore rupees has been allocated to the Defence Ministry in this year's Union Budget, which is the highest among all Ministries. Mr Singh said, the budgetary allocation for Innovations for Defence Excellence (iDEX) to promote innovation in the defense sector has also been increased to 518 crore rupees as compared to last year 115 crore rupees. The Minister highlighted that the country is continuously moving towards self-reliance in the manufacturing of weapons, tanks, fighter jets, helicopters and missile systems for the armed forces.

Underscoring the importance of youth in the armed forces, the Minister said, Agnipath scheme will increase the strength of the country. He said, Agnipath scheme is getting support from all over the country. He said, the country's youth are joining the country's armies with great enthusiasm. He said, in the first two batches of Agnipath scheme, 40thousand Agniveers have completed their training.

**<><><>Dipendra/Bhupendra/1740**

**REV: MESSAGE - PM-ID**

Akashvani Delhi will broadcast the running commentary, simultaneously in Hindi and English of the flag hoisting ceremony and the **Prime Minister Narendra Modi's** Address To The Nation from the ramparts of the Red Fort, New Delhi on Independence

Day **tomorrow,** starting From 7. AM onwards. All Akashvani stations including Vividh Bharati national service, Vividh Bharati stations, local radio stations, community radio stations, FM Rainbow, FM Gold, and other FM channels, will relay this broadcast according to their language preference. This broadcast will also be live-streamed on Akashvani Air - the official youtube channel of Akashvani in both languages. The regional language versions of the Prime Minister's Address To The Nation from the ramparts of the red fort will be originated by the concerned Akashvani stations on the same day at 9:30 PM.

**MESSAGE -RAJNATH SINGH-ID**

Akashwani Delhi will broadcast a message for armed forces by the Hon'ble Union Minister of Defence Sh. Rajnath Singh on it's FM Gold Indraprastha and Akashvani live news 24x7 channels on the eve of Independence Day I.E on Wednesday, the 14th August 2024 at 5:10 PM. All channels of FM Gold shall relay this broadcast.

**Veerendra/1709**

**PM - INDEPENDENCE DAY**

Prime Minister Narendra Modi will lead the Nation in celebrating the 78th Independence Day from the historic Red Fort in Delhi tomorrow. He will unfurl the National Flag and address the nation from the ramparts of the iconic monument. The theme of this year's Independence Day is Viksit Bharat @ 2047. Defence Ministry said, the celebrations will serve as a platform to provide a renewed push to the government's efforts towards transforming the country into a developed nation by 2047. With the aim to increase Jan Bhagidari in this festival of national fervour, around six thousand special guests have been invited to witness the celebrations at Red Fort. These people from different walks of life, categorised as youth, tribal community, farmers, women and other special guests, have excelled in various fields with the help of various government schemes and initiatives. The Indian contingent which took part in the recently-concluded Paris

Olympics has also been invited to participate in the celebrations. Nearly two thousand people from various States and Union Territories dressed in traditional attire have also been invited to witness the grand ceremony. Three thousand winners of different online competitions, organised by Ministry of Defence in collaboration with MyGov and Akashvani, will also be part of the celebrations. A total of two thousand boy and girl cadets (Army, Navy and Air Force) from different schools across the country will participate in the celebrations.